## లగచర్ల రైతులను విడుదల చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు
- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

గట్టులో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు

గట్టు, డిసెంబర్ 17: తమ భూములు తమకే చెందాలని శాంతియుతంగా పోరాటం చేస్తున్న లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించి వారిని ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు హెచ్చరించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గట్టులో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గట్టు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి హనుమంతునాయుడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతుకు సంకెళ్లు వేయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రైతును కన్నీరు పెట్టించిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని విమర్శించారు. ఏడాదిలోపే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజలకు విసుగొచ్చేలా చేసిందని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామేల్, బీఆర్ఎస్ నాయకులు బస్వరాజు, జయసింహారెడ్డి, మోనేశ్, రామునాయుడు, బాసు గోపాల్, నూర్‌పాషా, వెంకటేశ్, భాస్కర్, వీరేశ్, కృష్ణ, రవి, బొజ్జయ్యనాయుడు, రవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ సిగ్గుచేటు

- బీఆర్ఎస్వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య
- అంబేద్కర్ విగ్రహానికి వినతి

అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ శ్రేణులు

అయిజ, డిసెంబర్ 17 : శాంతియుతంగా పోరాటం చేస్తూ భూములను ఇయ్యమని వేడుకుంటున్న రైతులపై కాంగ్రెస్ సర్కారు అక్రమంగా కేసులు బనాయించి జైలుపాలు చేయడంతోపాటు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుచేటని బీఆర్ఎస్వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య అన్నారు. ఆరుగాలం వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న రైతులను జైల్లో నిర్బంధించిన సీఎం రేవంత్‌రెడ్డి అక్రమ కేసులను ఎత్తివేసి బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం అయిజలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, లగచర్ల రైతుల పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుర్వ పల్లయ్య మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి లగచర్ల రైతులపై ప్రభుత్వం పెట్టిన కేసులను బేషరతుగా ఉపసంహరించుకుని విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ సభ్యులు జమాలుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, బీందాస్, నాగేంద్ర, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ అధ్యక్షుడు వీరేశ్, మాజీ అధ్యక్షుడు కుర్వ వీరేశ్, ఉపాధ్యక్షుడు మైబు పాల్గొన్నారు.

## మోకాళ్లపై కూర్చొని నిరసన

నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

గద్వాలటౌన్, డిసెంబర్ 17: ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు న్యాయమైనవని వివిధ పాఠశాలల హెచ్ఎంలు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని స్మృతి వనం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం కూడా కొనసాగింది. సమ్మెలో భాగంగా ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకుహెచ్ఎంలు జహీరుద్దీన్, రహమత్‌పాషా, వెంకటనర్సయ్య, ఇమ్మానియేల్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సీఎం కాక ముందు అనేక సందర్భాల్లో ఉద్యోగుల ప్రస్తావన తెచ్చాడు కానీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

## చక్రస్నానంతో ముగిసిన తిమ్మప్ప ఉత్సవాలు

స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

మల్దకల్, డిసెంబర్ 17: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, ఆది మధ్యాంత రహితుడు కలియుగ దైవం మల్దకల్ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం చక్రస్నానంతో ముగిశాయి. శేషదాసుల సన్నిదానంలో చక్రస్నానం భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాలు మంగళవారం చక్రస్నానంతో ముగిశాయి. స్వామివారిని దాదాపుగా 2లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, అర్చకులు మధుసూదనాచారి, రమేషాచారి, ధీరేంద్రదాస్, రవిచారి, రాఘవేంద్రదాస్, అరవిందరావు, శేషగిరిరావు, శశాంకదాస్, వెంకోబరావు, మధుసూదన్‌రెడ్డి, సీతారామిరెడ్డి, చంద్రశేఖర్‌రావు, గద్వాల, అయిజ, మల్దకల్ మండలాలకు చెందిన బ్రాహ్మణ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్

- లగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజయ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ బాసుశ్యామల
- అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు

గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

గద్వాల, డిసెంబర్ 17: రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కుర్వ విజయ్‌కుమార్ అన్నారు. లగచర్ల రైతులను కాపాడాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకురాలు మాజీ జెడ్పీటీసీ బాసుశ్యామలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడారు. లగచర్లలో పేద, దళిత, గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఒకసారి ఫార్మావిలేజని, మరోసారి ఇండస్ట్రీయల్ కారిడార్ అని రైతులకు మాయమాటలు చెప్పి వారి భూములను లాక్కొని ఆదానికి, తన అల్లుడికి అప్పజెప్పే కుట్ర చేస్తున్నాడన్నారు. తమ భూములు ఇవ్వమని, తమకు జీవనాధారం లేకుండా చేయొద్దని ప్రభుత్వాన్ని రైతులు అడుగుతున్నా పట్టించుకోకుండా నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. వారి అరాచకాలను మీ దృష్టికి తీసుకొస్తూ అంబేద్కర్‌కు వినతిపత్రం ఇస్తున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గాన్ని తన జాగీరుగా భావిస్తూ తన సోదరులతో కలిసి పేద, బడుగు, బలహీన వర్గాలైన దళిత, గిరిజన రైతులపై అరాచకాలు చేస్తున్నాన్నారు. లగచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్ల రైతులపై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాసుహనుమంతునాయుడు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, అంగడి బస్వరాజ్, శేఖర్‌నాయుడు, మోనేశ్, బీచుపల్లి, టవర్ మక్బూల్, శ్రీరాములు, ప్రతాప్‌రెడ్డి, నర్సింహులు, ఎస్ రాము, రమేశ్, రాము, రవి, రాజు, తిరుమలేశ్, మౌర్య, గోపాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### వనపర్తి జిల్లా కేంద్రంలో..

వనపర్తి టౌన్, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మయ్య, విజయ్‌కుమార్, పరంజ్యోతి, నీలస్వామి, కృష్ణ, నాగన్నయాదవ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ధరూర్ మండలంలో..

ధరూరు, డిసెంబర్ 17: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండల నాయకుడు వెంకటేశ్ నాయుడు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అబ్రహం, నాయకులు వెంకటన్న, రవీందర్‌నాయుడు, నరేశ్‌నాయుడు, మహేశ్‌నాయుడు, రవినాయుడు, మోహన్‌నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మల్దకల్ మండలంలో..

మల్దకల్, డిసెంబర్ 17: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండల నాయకుడు శేఖర్‌నాయుడు, తిరుమల్ నాయుడు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి జిల్లా నాయకుడు బాసు హనుమంతునాయుడు హాజరై మాట్లాడారు. లగచర్ల రైతులపై కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మోనేశ్, తిరుమలేశ్, నూరుబాషా, అంగడి బసవరాజు, మధుగౌడ్, పరశురాముడు, రాము, గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పెబ్బేర్ మండలంలో..

పెబ్బేరు, డిసెంబర్ 17: పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లో నాయకులు, కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో కొల్లాపూర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, మండలాధ్యక్షుడు రాములు, కౌన్సిలర్లు గోపిబాబు, రామకృష్ణ, ఎల్లారెడ్డి, నాయకులు వెంకటేశ్, రాజశేఖర్, విశ్వరూపం, నాగిరెడ్డి, మన్యం, వేణు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరంగాపురంలో..

శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సింగిల్ విండో అధ్యక్షుడు జగన్నాథం, నాయకులు గౌడానాయక్, పృథ్వీరాజు, వెంకటస్వామి, సుదర్శన్‌రెడ్డి, పర్వతాలు తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు.

### ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 17: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, మాజీ ఎంపీపీ కృష్ణనాయక్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాల్‌రెడ్డి, చిన్న ఆంజనేయులుగౌడ్, చెన్నారెడ్డి, గొడుగు సత్యం, బుచ్చిబాబుగౌడ్, పెద్ద ఆంజనేయులుగౌడ్, పొలిశెట్టి ప్రతాప్ పాల్గొన్నారు.

### రేవల్లి మండలంలో..

రేవల్లి, డిసెంబర్ 17: రేవల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రఘురామరావు, మాజీ ఎంపీపీ సేనాపతి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సురేశ్, మాజీ సర్పంచులు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శివరాంరెడ్డి, రమేశ్‌యాదవ్, మహమూద్, కోఆప్షన్ సభ్యులు ఖాజా, రాంచంద్రయ్య, అల్తాఫ్, వెంకటేశ్, పరమేశ్, శివకాశి, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి, సునీల్‌కుమార్, వాల్మీకి, అలీం తదితరులు పాల్గొన్నారు.

### గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, డిసెంబర్ 17: మండలంలోని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, వెంకటయ్య, శివకుమార్, కోఆప్షన్ సభ్యుడు మతీన్, నాయకులు శ్రావణ్, గోపాల్‌రావు, ఓంకార్, రవి, కృష్ణారావు, లచ్చగౌడ్, రాజు, రాములు, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, కుర్మయ్య, గోపాల్, కాశీనాథ్, తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మదనాపురం మండలంలో..

మదనాపురం, డిసెంబర్ 17: లగచర్ల రైతులను తక్షణమే విడుదల చేయాలని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యుడు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కొత్తకోట మండలంలో..

కొత్తకోట, డిసెంబర్17: కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు దళిత నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొని మాట్లాడారు. లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, రైతు సంఘం మండలాధ్యక్షుడు కొండారెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీను, నాగేశ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ యాదగిరి, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, జిల్లా యూత్ ఉద్యమ నాయకులు కటికె శ్రీను, మాజీ సర్పంచులు గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, శంకర్‌నాయక్, మండల యూత్ అధ్యక్షుడు పద్మనెహ్రూ, గోవిందు, మాజీ మార్కెట్ డైరెక్టర్ కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

### ఆత్మకూర్ మండలంలో..

ఆత్మకూర్, డిసెంబర్ 17: మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, వైస్ ఎంపీపీ కోటేశ్, కౌన్సిలర్లు చెన్నయ్య, రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రియాజ్‌అలీ, హసీం, కార్యకర్తలు ఉన్నారు.

### అమరచింత మండలంలో..

అమరచింత, డిసెంబర్ 17: కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను తక్షణమే ఎత్తి వేసి జైల్లో పెట్టిన రైతులను బేషరత్తుగా విడుదల చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు, బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు రాజ్‌కుమార్, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

మల్దకల్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధరూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెబ్బేరులో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోటలో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూర్‌లో..



శ్రీరంగాపురంలో..

రేవల్లిలో..

ఖిల్లాలో..



అమరచింతలో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బుద్ధారంలో వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోపాల్‌పేట మండలంలో..

## బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేయాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఈనెల 18న నిర్వహించే బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్‌తో సమీక్ష నిర్వహించి నిర్వహణపై సూచనలు చేశారు. హైదరాబాద్‌లోని ప్రముఖ క్యాన్సర్ హాస్పిటల్ ఎంఎన్‌జే వారు ఈనెల 18న బుధవారం 10 మంది వైద్య బృందం క్లినిక్, అవసరమైన పరికరాలతో వనపర్తి జిల్లాకు వస్తున్నారని చెప్పారు. ఉదయం 10గంటలకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే వైద్యపరీక్షల నిర్వహణకు మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులతోపాటు కడుకుంట్ల, గోపాల్‌పేట, పెద్దమందడి నుంచి బ్రెస్ట్ క్యాన్సర్ అనుమానిత మహిళలకు అవసరమైన మౌలిక వసతులతోపాటు పరీక్ష చేసేందుకు మహిళలకు కనీస సదుపాయాలు, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయాలి

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మున్సిపాటీల్లో ప్రాపర్టీ టాక్స్ వసూలు వేగవంతం చేయాలన్నారు. పన్నులు కట్టని వారికి పోస్టు, బిల్ కలెక్టర్ల ద్వారా నోటీసులు పంపాలని ఆదేశించారు. వాటితోపాటు నీటి కొళాయి పన్ను వసూలు కూడా వేగవంతం చేయాలన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మున్సిపాలిటీల్లో ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల కోసం ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు.

## కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలం కేటాయింపు

గద్వాల, డిసెంబర్ 17: జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కలెక్టర్ సంతోష్ మంగళవారం స్థలాన్ని కేటాయించారు. గద్వాల మండలంలోని పూడురు శివారులో సర్వేనెంబర్368లో ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన 10ఎకరాల స్థలాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాజెక్ట్ లొకేషన్ మ్యాప్‌ను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోర్టు నిర్మాణానికి సంబంధించిన రెండువర్గాల న్యాయవాదుల నుంచి కలెక్టర్ సమస్యలు విన్నారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలం గద్వాల-కర్నూల్ జాతీయ రహదారి సమీపంలో ఉన్నట్లు గుర్తించారు. కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి రహదారి కనెక్టివిటీని పరిశీలించి, ప్రధాన రహదారి నుంచి ఇక్కడికి రహదారి కనెక్టివిటీని నిర్మించవచ్చని పేర్కొన్నారు. రెండు ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించి ప్రజల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకొని కోర్టు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన చోట కోర్టు కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ మల్లికార్జున, న్యాయవాదులు ఉన్నారు.

కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

## మహిళను మోసగించిన ఇద్దరు దొంగల అరెస్టు

- వెండి, బంగారం వస్తువులు స్వాధీనం

పెబ్బేరు, డిసెంబర్ 17: అమాయక మహిళను మాయమాటలతో నమ్మించి, ఆమె వద్దనున్న బంగారు, వెండి వస్తువులను చోరీ చేసిన ఇద్దరిని మంగళవారం అరెస్టు చేసినట్లు పెబ్బేరు ఎస్సై హరిప్రసాదరెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. దావాజిపల్లికి చెందిన పెద్దముక్కుల నందమ్మను ఫోన్‌లో పరిచయం చేసుకున్న దుండగులు పెబ్బేరుకు రప్పించారు. తర్వాత బీచుపల్లి వద్ద ఆలయానికి వెళ్దామని నమ్మించి బైకుపై ఎక్కించుకొని వెళ్లి కృష్ణానది వంతెన వద్దకు వెళ్లారు. అక్కడ ఆమె వద్ద ఉన్న వెండి, బంగారు వస్తువులతోపాటు, సెల్‌ఫోన్‌ను తస్కరించి పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితులైన గద్వాల జిల్లా నాగర్‌దొడ్డికి చెందిన బోయ ఆశన్న, జమ్మిచేడుకు చెందిన బోయ జమ్మన్నను అరెస్టు చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుంచి 40తులాల వెండి, 5గ్రాముల బంగారు వస్తువులతోపాటు వారు వినియోగించిన బైకును స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అరెస్టు చేసిన నిందితులు, వస్తువులతో ఎస్సై

## హెచ్‌ఎంపై ఎంఈవోకు ఫిర్యాదు

వడ్డేపల్లి, డిసెంబర్ 17 : మండలంలోని వెంకట్రామనగర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న హెచ్‌ఎంగా పనిచేస్తున్న ఈశ్వరయ్యపై గ్రామస్తులు ఎంఈవో నర్సింహకు ఫిర్యాదు చేశారు. కేవలం పది మంది విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించారు. పాఠశాలలో పనిచేస్తున్న హెచ్‌ఎం వంట ఏజెన్సీ వారిపై, విద్యార్థులపై దురుసుగా ప్రవర్తిస్తాడని, విద్యార్థులతో పనులు చేయిస్తాడని ఈ హెచ్‌ఎం మాకొద్దని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు హెచ్‌ఎంను గత నాలుగు రోజులుగా ఎంఆర్‌సీలో ఉంచామని, గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టినట్లు ఎంఈవో తెలిపారు. ఈ విషయంపై హెచ్‌ఎం ఈశ్వరయ్యను వివరణ కోరగా పాఠశాలలో పదిమంది విద్యార్థులు ఉండగా ఆరుగురు మాత్రమే హాజరవుతున్నారని, మిగిలినవారు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని, వంటఏజన్సీ వారు విద్యార్థులకు మెనూ ప్రకారం వండాలని చెప్పానన్నారు. అలాగే స్వీపర్ సమస్య గురించి మాట్లాడినందుకు నాపై కావాలని ఫిర్యాదు చేశారని, నేను నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తున్నానని ఎవరిపై అనవసరంగా మాట్లాడలేదని చెప్పారు.

## స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఈ నెల 22న నిర్వహించనున్న కళాశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ రఘునందన్ ప్రకటనలో తెలిపారు. 1974లో రాణి లక్ష్మీదేవమ్మ పేరుతో ప్రారంభమైన కళాశాల 50ఏండ్లు పూర్తిచేసుకుందని తెలిపారు. అందుకుగానూ ఈనెల 22న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగే వేడుకలకు పూర్వ, ప్రస్తుత విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరి డే కేర్ ఆసుపత్రిలో పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్ కావలెను. సంప్రదించవలసిన సెల్ నెం.8328035779.
NT- MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748